ప్రజాశక్తి

బుధవారం 16 నవంబర్ 2022 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



మహాసభలో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

ఉద్యృత పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు
- సంఘం కృష్ణాజిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ప్రకాశరావు, రాజేష్ ఎన్నిక

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఉద్యమాలను ఉధృతం చేయడం ద్వారానే వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించుకోగలమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. సంఘం కృష్ణాజిల్లా ద్వితీయ మహాసభలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రతినిధుల సభ మొవ్వ మండలం కూచిపూడిలోని సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్ (వీసం కోటేశ్వరరావు, కైలే వెంకట్రావ్ నగర్)లో జరిగింది. ఈసభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో నూటికి 40 నుండి 50 శాతం మంది వ్యవసాయ కార్మికులుగా ఉన్నారని, వీరి శ్రమ తీవ్రత ఇటీవల కాలంలో మరింత పెరిగిందని అన్నారు.



శీలం ప్రకాశరావు, మురాల రాజేష్

నిత్యావసరాల ధరలు పెరగడం, విద్య, వైద్యం ప్రయివేటీకరణతో పేద కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగడంతో కార్మికులకు ఉపాధి తగ్గిపోతోందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో

(మిగతా 6లో)

విజయవాడ-సికింద్రాబాద్ మధ్య

త్వరలో 'వందేభారత్' రైలు!

- పరిశీలిస్తున్న రైల్వే అధికారులు
- కార్యాచరణకు చర్యలు

విజయవాడ : తెలుగు రాజధానుల మధ్య దూరాన్ని తగ్గిస్తూ త్వరలో 'వందేభారత్' రైలు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఉత్తరాదిలో ప్రవేశపెట్టిన ఈ రైళ్లు తాజాగా చెన్నై-మైసూర్ మార్గంలో దక్షిణాదిలోకి ప్రవేశించాయి. అయితే ఈ రైళ్ల నాణ్యతపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. పశువులను ఢీకొన్న రెండు రైళ్లు ముందుభాగం దెబ్బతినడంతో రైలు పట్టాలపైకి పశువులను వదిలినందుకు సబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం, వాటిపై వచ్చిన కార్టూన్లు వీటి ప్రవేశాన్ని హాస్యాస్పదంగా నిలిచాయి. మరోవైపు నూతన సంవత్సర కానుకగా దక్షిణమధ్య రైల్వేలోనూ వందేభారత్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వేశాఖ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే వందేభారత్‌ను పట్టాలెక్కించే దిశగా కార్యాచరణ సాగుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. హైదరాబాద్ నుంచి దూరప్రాంతాలకు ఈ రైలును నడపాలని తొలుత భావించారు. అయితే ప్రయాణీకుల రద్దీ భారీగా ఉండే సికింద్రాబాద్ – విశాఖ, సికింద్రాబాద్–తిరుపతి, కాచిగూడ–బెంగళూరు, హైదరాబాద్–ముంబై మార్గాలను అధికారులు పరిశీలించారు. కానీ వందేభారత్ రైల్లో బెర్తులు లేకపోవడం, కేవలం కూర్చొని ప్రయాణించేలా వీలుగా సీట్లు ఉండటం వల్ల 13 నుండి 15 గంటలపాటు ప్రయాణికులు కూర్చొని ప్రయాణం చేయడం సాధ్యంకాదని భావించి సికింద్రాబాద్–విజయవాడ రూట్‌లో వందేభారత్ రైలును నడపాలని రైల్వే అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రం విభజన అనంతరం ఉద్యోగుల రాకపోకల కోసం ఇంటర్‌సిటీ రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. ఇరు రాష్ట్రాల్లోని ఉద్యోగులు రాకపోకలు సాగించేలా ఈ రైళ్లు నడుస్తున్నాయి. ఐదు ఇంటర్‌సిటీ రైళ్లతోపాటు విజయువాడ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లేవి సుమారు 20 రైళ్లు



ఉన్నాయి. ఇంటర్‌సిటీ రైళ్లలో కొన్ని బీబీనగర్, నడికుడి మీదుగా విజయవాడ నుంచి గుంటూరు వరకు నడుస్తుండగా, కొన్ని విజయవాడకే పరిమితమయ్యాయి. రోజూ 25వేల మందికిపైగా ప్రయాణికులు సికింద్రాబాద్–విజయవాడ మధ్య రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ఈ రెండు నగరాల మధ్య ప్రయాణికుల డిమాండ్ బాగానే ఉంది. దీంతో తక్కువ సమయంలోనే రెండు రాజధానుల మధ్య రాకపోకలు సాగించేందుకు వందేభారత్‌ను ప్రవేశపెడితే ఆదరణ బాగా ఉంటుందని అంచనా వేసినట్లు తెలిసింది. మరోవైపు సికింద్రాబాద్ నుంచి కాజీపేట్ మీదుగా విజయవాడ మార్గాన్ని హైడెన్సిటీ నెట్‌వర్క్ పరిధిలోకి తెచ్చారు. 130 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించేందుకు వీలుగా ట్రాక్ సామర్థ్యాన్ని పెంచారు. ప్రస్తుతం హైడెన్సిటీ నెట్‌వర్క్ రూట్లలోనే వందేభారత్ రైళ్లు నడుస్తున్న దష్ట్యా సికింద్రాబాద్–విజయవాడ రూట్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విజయవాడకు సుమారు 6 గంటల సమయం పడుతోంది. బీబీనగర్–నడికుడి రూట్‌లో జాప్యంచోటుచేసుకుంటోంది. రైళ్ల రద్దీ, లైన్లపై పెరిగిన ఒత్తిడి వల్ల కూడా ఎక్స్‌ప్రెస్ రైళ్లు గంటకు 80 కిలోమీటర్ల కూడా వెళ్లడం లేదు. ట్రాక్ సామర్థ్యాన్ని పెంచిన సికింద్రాబాద్ – కాజీపేట్–విజయవాడ మార్గంలో వందేభారత్‌ను నడపడం వల్ల 4 గంటల్లోనే ప్రయాణించవచ్చని అంచనా వేస్తున్నారు.

రైలు, రోడ్డు కనెక్టివిటీతో బందరు పోర్టు అభివృద్ధి

ఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రైలు, రోడ్ల కనెక్టివిటీ ఏర్పడితే బందరు పోర్టు అభివద్ధిలో ముందడుగు వేసినట్లేనని రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. బందరు పోర్టు అభివద్ధిలో భాగంగా పోర్టు రైలు, రోడ్డు కనెక్టివిటీ కోసం అవసరమైన రోడ్ల అభివద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు మంగళవారం ఆయన కృష్ణాజిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, శాసనసభ్యులు పేర్ని నాని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ మంత్రిత్వ శాఖ అధికారులతో కలిసి మచిలీపట్నం, పెడన ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత సుల్తానగరం రోడ్డు ఓవర్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.మచిలీపట్నంలోని రహదారులు, బైపాస్ రోడ్డు 216 జాతీయ రహదారి ప్రదేశాల్లో పర్యటించారు. ఫేజ్–1లో బందరు పోర్టు అభివద్ధికి తయారు చేసిన రోడ్డు, రైలు కనెక్టివిటీ మ్యాప్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 216 జాతీయ రహదారి (కత్తిపూడి–ఒంగోలు) నగర పరిధిలో నుండి వెళుతున్నందున బందరు పోర్టు అభివద్ధి పనులకు సంబంధించి మెటీరియల్, యంత్ర పరికరాలు వంటి వాటి రవాణాకు సంబంధించి ట్రాఫిక్ మచిలీపట్నం బయటి నుండి వెళ్లేందుకు పెడన రోడ్డు – నగర శివారులోని శారదానగర్ సమీపంలో కలిసే నూతన రహదారి గురించి ఆరా తీశారు. అనంతరం పెడన రోడ్డులో 216 జాతీయ రహదారి కలిసే చోట (హర్షా కాలేజ్ వద్ద) రహదారి నిర్మాణంతోపాటు అక్కడ నుండి బందరు పోర్టు కనెక్టివిటీకి గల అవకాశాలను పరిశీలించారు. అనంతరం పెడనలో బైపాస్ రోడ్డు (తోటమూల) వద్ద జాతీయ రహదారిని, అక్కడ నుండి గుడివాడ వైపు, బంటుమిల్లి వైపు బైపాస్ రహదారులు విస్తరణ, అభివద్ధి అవకాశాలను



పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ బాషా బందరు పోర్టు అభివద్ధి ప్రాజెక్ట్ వివరాలను ప్రవీణ్ ప్రకాష్‌కు వివరించారు. బందరు పోర్టు అభివద్ధి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడం ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివద్ధి చెందుతుందని, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ, అభివద్ధితోపాటు పోర్టు కనెక్టివిటీ రహదారుల నిర్మాణం సత్వరమే చేపట్టాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు పేర్ని నాని వివరించారు. ప్రవీణ్ ప్రకాష్‌తో ఎపి మ్యారీటైమ్ బోర్డు సిఇఒ షామోహన్, మచిలీపట్నం పోర్టు డవలప్మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డి విద్యాశంకర్ ఉన్నారు. ఈపర్యటనలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల, నేషనల్ హైవే అథారిటీ సంస్థ రీజనల్ ఆఫీసర్ ఆర్‌కె.సింగ్, పీడీ నారాయణ, కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ రీజనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, పీడీ సాయి శ్రీనివాస్, ఆర్అండ్‌బి అధికారులు, డిపిఆర్ ప్రాజెక్ట్ కన్సల్టెంట్ రైట్స్ సంస్థ ప్రతినిధులు, మేఘా ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు, ముడా వీసీ బి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శేషగిరిరావు

తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయండి

ఇంటర్ ఎడ్యుకేషన్ కమిషనర్, జిల్లా రోల్ అబ్జర్వర్ ఎం.వి.శేషగిరిబాబు

ప్రజాశక్తి - విజయవాడ : మూసాయిదా ఓటర్ల జాబితాలో (డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్) క్లయిమ్స్, అభ్యంతరాలు పరిష్కరించి తప్పులు లేని తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా రోల్ అబ్జర్వర్ యం.వి. శేషగిరిబాబు అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాకు చెందిన నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఇఆర్‌వోలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఎఇఆర్‌వోలు), రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమరీ రివిజన్ –2023 పై జిల్లా రోల్ అబ్జర్వర్ యం.వి. శేషగిరిబాబు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పెండింగ్ క్లయిమ్స్ అభ్యంతరాలు ఎలక్టోర్స్ పాపులేషన్ (ఇపి రేషియో), జెండర్ రేషియో, యువ ఓటర్ల నమోదు, ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఈనెల 19,20వ తేదీ, డిసెంబర్ 3,4 శని, ఆది వారాలలో ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ కార్యక్రమంపై (స్పెషల్ క్యాంపైన్) అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆయా తేదీలలో బూత్ లెవల్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లలో ఓటర్ల జాబితాలతో ప్రధాన కేంద్రంలోనే అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు నిర్వహించాలన్నారు.

(మిగతా 6లో)

పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషి

సమగ్ర శిక్ష సంచాలకులు సురేష్‌కుమార్



మాట్లాడుతున్న సురేష్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం విజయవాడలో జరిగిన సహిత విద్యకు సంబంధించి ఒకరోజు కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మండలాల్లో దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల ద్వారా విద్యను అందిస్తున్నామని అన్నారు. పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో గుర్తించి, పిల్లలకు గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి అవసరమైన థెరపి సేవలు, తేలికపాటి శస్త్ర చికిత్సలు అందేలా బాధ్యత వహించాలని అన్నారు. పాఠశాలలకు వెళ్లలేని ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఇంటి వద్దనే విద్య అందేలా, దూరప్రాంతాల నుంచి వచ్చే దివ్యాంగులకు రవాణా భత్యాలు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగ పిల్లలను చిన్నచూపు చూడకూడదని, వారికి సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో ప్రత్యేక అవసరాల గల పిల్లలు మరిన్ని సౌకర్యాలు పొందేలా, వారి శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని విధివిధానాలు రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఎస్‌పిడీ బి.శ్రీనివాసరావు, ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులు, ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ప్రచురణ సంచాలకులు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ఐఈ కోఆర్డినేటర్ ఎన్.కె.అన్నపూర్ణ , హెల్త్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి , డిజెబుల్ట్ ఎక్స్‌ఫర్ట్ డాక్టర్ మోబ్డేజీ, బ్రాండ్ కన్సల్టెంట్ రామ్ కమల్, ఎన్ఐఇపిఐడి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిల్పా మనోజ్ఞ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పోషణ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: గర్భిణీ, బాలింతలకు వైయస్సార్ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం 43వ డివిజన్ పరిధిలో ఊర్మిళానగర్‌లో



మంగళవారం జరిగింది. వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద ఐదు అంగన్వాడీ కేంద్రాలలోని 75 మంది గర్భిణీ, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. ప్రశాంతి, అంగన్వాడి వర్కర్స్ తిరుపతమ్మ, సరస్వతి, జ్యోతి, శారద, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని ఎం.జె.నాయుడు హాస్పటల్స్‌లో అత్యాధునిక ఫిజియోథెరపీ సెంటర్‌ను ప్రారంభించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎం.జె.నాయుడు తెలిపారు. హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ప్రదానంగా కీళ్ల సమస్యల నుండి త్వరగా కోలుకునేందుకు ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందన్నారు. ఇందులో భాగంగానే రోబోటెక్ థెరపీని ప్రారంభించినట్లు తెలిపారు. రోబో టెక్నాలజీ ద్వారా రోబెటిక్ థెరపీ ద్వారా కీళ్ల సమస్యల నుండి ఉపశమనం పొందేందుకు త్వరగా వైద్యం అందేందుకు ఈ థెరపీ ఉపయోగపడుతుందన్నారు.

నాడు నేడు, ఇళ్లపట్టాలపై సమీక్ష

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నందు మంగళవారం రాత్రి నియోజకవర్గ రెవెన్యూ మరియు వివిధ



శాఖల అధికారులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, రాష్ట్ర ప్రభుత్వ విప్, సామినేని ఉదయభాను ల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురం, పద్మావతి నగర్, దుర్గాపురం, ఎస్ జి ఎస్ కాలేజీ సమీపంలో ఉన్న ఎన్జీవో కాలనీ, చిరునగర్ లో భూ సమస్యల పరిష్కార మార్గం మరియు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ వంటి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా సచివాలయాలు, ఆర్ బి కే లు, వెల్నెస్ సెంటర్లు, మరియు నాడు నేడు పాఠశాల వంటి పురోగతి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక 34వ డివిజన్‌లోని మ్యాంగో మార్కెట్ పరిధిలో ఉన్న అత్యంత విలువైన విఎంసి స్థలాన్ని వైసిపి నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కొట్టేటి హనుమంతరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 34వ డివిజన్‌లోని మ్యాంగోమార్కెట్ కళ్యాణమండపం వెనుక చెత్త డంపింగ్ చేయడం కోసం 1995లో అప్పటి నగర పాలక సంస్థ కమిషనర్ సుమారు 400 చదరపు గజాల స్థలాన్ని కేటాయించారన్నారు. చెత్త సేకరణకు ఈ స్థలంలో శానిటరీ ఇనిస్పెక్టర్ ఒక రేకుల షెడ్‌ను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం ఈ షెడ్‌ను తొలగించి, ఆ స్థలాన్ని కాజేయడానికి కొందరు వైసిపి నేతలు బయలుదేరారని, దీనిపై సమగ్రంగా విచారించాలని కోరారు.



బాలోత్సంలో 'శ్రీ విద్యా' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-నందిగామ: నంబూరులోని వివిఐటిలో జరిగిన బాలోత్సవంలో శ్రీ విద్యా హైస్కూల్ విద్యార్థులు పలు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి బహుమతులు సాధించారు. జానపద నృత్యం విభాగంలో వర్షిణి, మణి శ్రీటీమ్‌కు ప్రథమ బహుమతి, లఘు నాటిక విభాగంలో పంచాక్షరి, అస్మిత, అభి ఆరాధ్య టీమ్‌కు ప్రథమ బహుమతి, డిజిటల్ డ్రాయింగ్ సబ్ జూనియర్స్ విభాగంలో వారణాసి ఆశ్రిత కు ప్రథమ బహుమతి, ఇంగ్లీష్ డిబేట్ సీనియర్స్ విభాగంలో శ్రీ వర్షిత కు ద్వితీయ బహుమతి, ఇంగ్లీష్ డిబేట్ సబ్ జూనియర్స్ విభాగంలో జట్టి సాత్వికకు ద్వితీయ బహుమతి, తెలుగు పద్యంలో సబ్ జూనియర్స్ విభాగంలో అబ్బూరి లాస్య ప్రియ ద్వితీయ బహుమతి, ముకాభినం విభాగంలో కోట అభి ఆరాధ్యకు ద్వితీయ బహుమతి, జనరల్ క్విజ్ విభాగంలో మురళీధర్‌రెడ్డి, శివ నాగసాయి, చెన్నయ్‌చౌదరి టీమ్‌కు తృతీయ బహుమతి, తెలుగులో మాట్లాడుదాం విభాగంలో పెమ్మసాని సంధ్యకు తృతీయ బహుమతి, ఇంగ్లీష్ డిబేట్ సబ్ జూనియర్స్ విభాగంలో షేక్ అసిఫ్‌కు తృతీయ బహుమతి, డిజిటల్ డ్రాయింగ్ సీనియర్స్ విభాగంలో షేక్ షాహిద్ రెహన్‌కు తృతీయ బహుమతి, హరి సూర్యప్రకాష్‌కు డిజిటల్ చిత్ర లేఖనంలో, విచిత్ర వేషధారణలో స్నేహజకు, ఏక పాత్రభినయంలో పగడం సంజనకు ప్రత్యేక బహుమతులు సాధించారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ కందుల మల్లిఖార్జునరావు, అకడమిక్ ఆఫీసర్ మేకల సీతరామప్రసాద్ అభినందించారు.

తరగతి గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని తోటరావులపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.26 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహనరావు మంగళవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు త్వరగా పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ములకలపల్లి లక్ష్మీ కృష్ణమోహన్, ఎంపీపీ వేల్పుల ఏసమ్మ, నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, కందుల నాగేశ్వరరావు, దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నివేశనా స్థలాలు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో



పాత్రికేయుల నివాస స్థలాలకై మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో పాత్రికేయ మిత్రులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టిఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పాత్రికేయుల ఇళ్ల స్థలాలు కలగా మిగిలిపోయాయని పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ పాత్రికేయుల ఇండ్ల స్థలాల కేటాయింపు తన దష్టిలో ఉందని తను పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు విజయ పాల్, నజీర్, ఎ కిషోర్, ఆనంద్, జె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమం : సిఐటియు



సభలో మాట్లాడుతున్న కమల

ప్రజాశక్తి-వీరులపాడు: కార్మికులకు కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు సాధన కోసం ఐక్య ఉద్యమానికి సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం జుజ్జూర్‌లోని కళ్యాణ మండపంలో సిఐటియు ఐదవ మండల మహాసభ ఎం.లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై యుద్ధం చేస్తున్నాయన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు లేబర్ కోడ్స్ తెచ్చారని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడుతూ పోరాడి సంక్షేమ బోర్డును అమలు చేయాలన్నారు. క్లైయిమ్‌లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ సిఐటియు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్ గౌస్ నివేదిక ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పొట్లపల్లి సుబ్బమ్మ, షేక్ లాల్ అహ్మద్‌గౌస్, ఉపాధ్యక్షుడుగా మస్తాన్ వలీ, సహాయ కార్యదర్శిగా ముగ్దంబీ, కోశాధికారిగా వై.కృష్ణకుమారితో పాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండలం కార్యదర్శి కె.గోపాల్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.సైదులు, వీరులపాడు కార్యదర్శి సిహెచ్.రవి, ముగ్దంబీ, మస్తాన్ వలీ, విజయమ్మ, యం.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రంగాపురం గ్రామ పంచాయతీలో గల అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థునుల యొక్క ప్రతిభను గుర్తించే ప్రయత్నం చేశారు. అలాగే బాలికలకు అందజేస్తున్న ఆహారాన్ని, మెను ప్రక్రియను తెలుసుకున్నారు. మెనూ పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకరావు, ఎంపిపి రామినేని దేవిప్రవణ్య వీరస్వామినాయుడు, రంగాపురం గ్రామ సర్పంచి సునీల, ఎంపిడిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి డాక్టర్ వి రవి కుమార్, నాయకులు రామినేని వీరస్వామినాయుడు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని 12వ వార్డులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామంలో కనపర్తి వంశీకష్ణ అద్వర్యంలో మంగళవారం ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. సుమారు 150 మందిని ఉచితంగా కంటి సమస్యల డాక్టర్స్ పరీక్షించి కంటి ఆపరేషన్‌లు అవసరం అయిన వారిని ఉచిత ఆపరేషన్ కోసం విజయవాడ హాస్పిటల్‌కి తీసుక వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనపర్తి వెంకటేశ్వరరావు, కనపర్తి వెంకటనరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్వర్టుల నిర్మాణ స్థల పరిశీలన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల కేంద్రం ఎస్సీ ఏరియాలో కల్వర్టుల నిర్మాణం కొరకు స్థల పరిశీలన జరిగింది. ఈ కల్వర్టులు నిర్మాణం పూర్తి అయితే నీటి పారుదల సమస్యకు పరిష్కారం లభిస్తుందని వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామినేని వీరస్వామినాయుడు, పులపాక అనంతకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లాలోని అన్ని మండలాల్లో ఘనంగా జరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై సందేశాలు ఇస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొంటున్నారు.

గన్నవరం : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గన్నవరంలోని ప్రథమ శ్రేణి శాఖ


పెదపారుపూడిలో


ఉయ్యూరు మండలంలో

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు ప్రారంభించారు. గ్రంథాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షత వహించారు. గ్రంథాలయ సిబ్బంది, బి.డి.సి చిన్నఅవుటుపల్లి, గ్రంథాలయ పాఠకులు, స్కూలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ అధికారిణి జ్యోతి కుమారి తెలిపారు. **గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు గ్రంథాలయం వద్ద మంగళవారం పుస్తక ప్రదర్శన, వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని టి.వాణి తెలిపారు. ఎస్ ఇ ఆర్ ఎం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ రమణ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై సీనియర్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **పెదపారుపూడి** పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన, మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. యంపిపి గోగం సురేష్, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం.భవాని ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తెలుగు ఉపాధ్యాయులు ఎస్.నరేష్ గ్రంథపాలకురాలు యంవియస్ లక్ష్మీ, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.యంవియస్ లక్ష్మీ యలమర్రు గ్రంథాలయం అధికారిణి జే విజయలక్ష్మి, పి అంబేద్కర్ వెంట్రుప్రగడ గ్రంథాలయ అధికారి కె.నాగరాజు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు శాఖాగ్రంథాలయంలో 4, 5


చల్లపల్లిలో

తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పెంపుడు జంతువుల పెంపకం గురించి ప్రభుత్వ పశువైద్యశాల డాక్టర్ బి.సాంబశివరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ అధికారి కృష్ణారావు, రమణి సిబ్బంది పాల్గొన్నారు. కాటూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను పీహెసీ వైద్య అధికారి బి. దీప ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి సాలార్ షరీఫ్ పాల్గొన్నారు. **చల్లపల్లి :** స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చెస్, క్యారం బోర్డు, స్కిప్పింగ్, లెమన్ అండ్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించారు. చెస్‌లో దివ్య తేజ ప్రథమ, ద్వితీయ స్థానాన్ని పి భార్గవ కైవసం చేసుకున్నారు. క్యారం బోర్డ్‌లో విజయ పబ్లిక్ స్కూల్ ప్రథమ, సన్ ఫ్లవర్ స్కూల్ ద్వితీయ స్థానం సాధించారు. లెమన్ అండ్ స్పూన్ సిహెచ్‌ఎస్ లిల్లీ సాధించగా, ద్వితీయ స్థానాన్ని సిహెచ్ డి ప్రియాంక సాధించారు. వి.పాండురంగారావు, మహమ్మద్ అన్సారీ, మహమ్మద్ పాసి గ్రంథాలయ విశిష్టతను వివరించారు. గ్రంథాలయాల అధికారి కందుల గణేష్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. **మోపిదేవి:** మోపిదేవిలోని శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బొండలపాటి సుబ్బారావు మాట్లాడారు. గ్రంథాలయ స్థల దాత కావూరి కోదండ రామయ్య, గ్రామ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కంఠం నేని కుటుంబరావు, గ్రంథాలయ అధికారి కె సుధీర్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పెదకళ్ళేపల్లి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సోమలత ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షులు జి.పార్థసారథి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కడవకొల్లు సీతారామాంజనేయులు, గ్రామస్తులు అరజా కష్ణకాంత్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **ఘంటసాల :** ఘంటసాల శాఖ గ్రంథాలయంలో ఎం.శరత్ కుమార్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎంపీపీ వేమూరి రజిని ప్రదర్శనను ప్రారంభించారు. కొడాలి శాఖ గ్రంథాలయంలో ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కొడాలి సర్పంచ్ చలపతి రాణి ప్రారంభించారు. శ్రీకాకుళంలోని శాఖ గ్రంథాలయంలో దారా సుజాత ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ హై స్కూల్ హెచ్.ఎం భువనేశ్వరి సందేశం ఇచ్చారు. **హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండలం కానుమోలు శాఖా గ్రంథాలయంలో సుబ్రమణ్యం అధ్యక్షతన పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటీసీ సభ్యురాలు కాటుమాల ఇంద్రజ మాట్లాడారు. కానుమోలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాహిని,ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, మణి కుమారి, ఇతర గ్రామ పెద్దలు, పాఠకులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి జే సుబ్రహ్మణ్యం, ఎస్ రహీం పాల్గొన్నారు. **అవనిగడ్డ :** స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ చైర్మన్ వంగర శేషగిరిరావు ప్రారంభించారు. విద్యార్థుల కు పర్యావరణం అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సిహెచ్ వినుకొండయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గా రమేష్, తెలుగు అధ్యాపకులు బి.సుబ్బారావు, సచివాలయం కార్యదర్శి కె.నవీన్, గ్రంథాలయ అధికారి జే.ప్రభుదాస్, కృపారావు తదితరులు పర్యవేక్షించారు.


అవనిగడ్డలో

సాంకేతిక విద్యతో మంచి భవిష్యత్తు

గన్నవరం : ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక గూడవల్లిలో డి జె ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాలిటెక్ ఫెస్ట్ విజవంతంగా జరిగింది. ఈ టెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి 34 ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సుమారు 100 పైగా ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యమానికి న్యాయ నిర్ణేతలుగా విజ్ఞాన్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ ఎం.రామకృష్ణ , ప్రకాష్ స్టెక్రో అధినేత టి.పార్థసారథి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ గౌరవ కార్యదర్శి డాక్టర్ సి వి శ్రీరామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం ముగింపు సభలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ సారథి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో సజనాత్మకతతో తమ సాంకేతికను జోడించి నూతన ప్రాజెక్టుల నమూనాలను ప్రదర్శించారన్నారు. ఈ రెండు రోజుల ప్రదర్శనలో సుమారు 2000 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రజలు సందర్శించారు. అనంతరం డి జె ఆర్ ప్రిన్సిపాల్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాస్థాయి టెక్ ఫెస్ట్ -2022 ప్రదర్శన ఆతిథ్యాన్ని కల్పించిన డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సి.నాగరాణి, ప్రభుత్వ అధికారులకు కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.

సినీనటుడు కృష్ణ మృతికి సంతాపం

గన్నవరం, చల్లపల్లి : సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు అని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. చల్లపల్లి ఒకటో వార్డులో కష్ణ అభిమానులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెనుమూడి వెంకటేశ్వరరావు, తేళ్ల రాజు,. మహమ్మద్ కమాల్, లంక రాజు, ఆదినారాయణ, రౌఫా బత్తుల ప్రసాద్, మెంబర్ శ్రీను, అభిమానులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

గుడ్లవల్లేరు : డిసెంబర్ 13 నుంచి 16వ తేదీ వరకు కేరళ రాష్ట్రం త్రిచూర్‌లో జరిగే ఏఐకెఎస్ మహాసభలకు జయప్రదం చేయాలని ఏపి జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి.వి.శ్రీనివాస్ కోరారు. మండలంలోని అంగలూరు గ్రామంలో మహాసభల కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. రైతు అమరవీరుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా లక్ష గ్రామాల్లో రైతు సంఘం జెండా ఆవిష్కరణలో భాగంగా అంగలూరు గ్రామంలో కౌలు రైతు సంఘం జెండాను మండల గౌరవ అధ్యక్షులు మామిడి బాబురావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దావులూరి అజయ్‌కుమార్, కార్యదర్శి చిలుముల కృష్ణ, ఉపాధ్యక్షులు పల్ల పెద్దిరాజు, కమిటీ సభ్యులు తంగిరాల రమేష్, మామిడి వెంకటేశ్వరరావు, చెట్ల బుచ్చాలు, కొడాలి ఇశ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక

ఉయ్యూరు : ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాలలో 2022-2023 సంవత్సరానికి ఎన్సీసీ క్యాడెట్ల ఎంపిక మంగళవారం జరిగింది. 17 ఆంధ్రా బెటాలియన్ అధికారుల నేతృత్వంలో విద్యార్థులకు మౌఖిక రాతపూర్వక పరీక్షలు నిర్వహించి 54 మందిని ఎంపిక చేశారు. బెటాలియన్ సుబేదార్ రమణ ఎంపిక కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనా రాయణ, ఎన్‌సిసి అధికారి పి.శ్రీరామ్ పాల్గొన్నారు.

షూటింగ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

హనుమాన్ జంక్షన్ : బాపులపాడు మండలం వీరవల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ సీనియర్ మహిళల, పురుషుల జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18,19 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలోని నున్న వికాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో జరగబోయే 5వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ తెలిపారు. జిల్లా జట్ల ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 90 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నిర్మల మాట్లాడుతూ క్రీడలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి గోగులమూడి విజయకుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఆర్.అశోక్ కుమార్, బాలెద్దు భాగ్యరాజు, టి.స్వామి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

కలెక్టరేట్ (కృష్ణా) : 2022-23 సంవత్సరానికిగాను జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) పరీక్షకు దరఖాస్తు చేసుకోవటానికి, ఫీజు చెల్లించటానికి ఈనెల 25వ తేదీ వరకూ పొడిగించామని జిల్లా విద్యాశాఖాధికారి తాహెర సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్ సైట్ www.bse.ap.gov.inలో లేదా, జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో గానీ సంప్రదించాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కళాశాలలోని మన టీవీ భవనం పైన ఎంతో కాలంగా ఉన్న చెట్ల కొమ్మలు, ముళ్ళ కంపలు తొలగించారు. భవనం పై ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.వీర కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమా రాణి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులను అభినందించారు.

యాచకులకు అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో బాపులపాడు మండలం హనుమాన్‌జంక్షన్‌లో యాచకులకు మంగళవారం అన్నదానం చేశారు. ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోట సురేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం యాచకులకు అన్నదానం చేస్తున్నామన్నారు. ప్రచార సమితి కృష్ణాజిల్లా అధ్యక్షుడు తిరుమలశెట్టి రవి, బాపులపాడు మండల కన్వీనర్ కాళీ కిరణ్, కార్యవర్గ సభ్యులు నూకల శ్రీకాంత్ మాట్లాడారు. పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

రహదారుల పెండింగ్ పనులను పూర్తిచేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల మరమ్మతులు, విస్తరణ పనులు, భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో రోడ్లు, భవనాలు, జాతీయ రహదారుల అధికారులతో 2021-22, 2022-23 కాలానికి పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భవన నిర్మాణాలు, మరమ్మతులు, భూసేకరణ సమస్యలు, జాతీయ రహదారి 216 పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో నిలిచిపోయిన రోడ్ల పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాడు - నేడు కార్యక్రమం క్రింద చేపట్టిన ప్రైమరీ హెల్త్ సెంటర్ల భవన నిర్మాణాల్లో కొత్తవి చాలా వరకు పూర్తయ్యాయన్నారు. మరమ్మతులు చేపట్టాల్సిన 14 భవనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని సైతం పూర్తి చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో పెడన, అవనిగడ్డ నియోజకవర్గాలకు హామీ ఇచ్చిన రోడ్ల నిర్మాణ పనులకు అనరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కృత్తివెన్ను నుంచి పెడన వరకు గల 216 జాతీయ రహదారి పై చుట్టుప్రక్కల రైతులు ధాన్యపు బస్తాలను ఉంచి వాటిపై నలుపు పరదాలను కప్పి ఉంచడం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని జాతీయ రహదారుల అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత తహశీల్దార్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్మోషే, జిల్లా ఆర్ అండ్‌బి ఇంజనీరింగ్ అధికారి ఏ.శ్రీనివాస్, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ ఆఫీసర్ సాయి శ్రీనివాస్, కలెక్టరేట్ తహసీల్దార్ రాధిక, వివిధ మండలాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలంలోని రేమల్లి,వేలేరు, మల్లవల్లి గ్రామాల్లో ఇటీవలంకాలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురౌతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లతోపాటుగా కాపర్ వైర్లను కూడా దొంగిలిస్తుండటంతో రైతులు భయపడిపోతున్నారు. సోమవారం రాత్రి రంగన్న గూడెం గ్రామంలోని రైతు ఆళ్ళ నారాయణరావుకు చెందిన 488 సర్వేను నెంబర్ గల 25 కిలో వాట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు అర్ధరాత్రి తరువాత వైర్లు కత్తిరించి కాపర్ వైండింగ్‌ను ఎత్తుకెళ్లిపోయారు. గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావుకు సంబంధించిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ 456 దగ్గర స్తంభం మీద ఉన్న 25 కిలోవాటు ట్రాన్స్ఫార్మర్ వైర్లు కత్తిరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందకు దించటానికి తీవ్ర ప్రయత్నం చేసి సాధ్యం కాకపోవటంతో వదిలిపెట్టి వెళ్లిపోయారు. బాధిత రైతులు వీరవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డిసెంబర్లో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

గోడపత్రిక ఆవిష్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి-వన్‌టౌన్: డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. స్థానిక మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో మహాసభ గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15న ఉదయం వేలాది మందితో భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. విజయవాడలోని మాడపాటి క్లబ్‌లో మధ్యాహ్నం 3.30 గంటల నుండి సభ ప్రారంభమవుతుందన్నారు. 16న జరిగే బహిరంగ సభలో రాష్ట్రానికి చెందిన సిఐటియు నాయకులు పాల్గొంటారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగాలకు అప్పజెబుతుందన్నారు. కార్పొరేటర్లకు రాయితీలు, కార్మికులు, ఇతర ప్రజానీకానికి వాతలు పెడుతోందన్నారు. నిత్యావసర ధరలు బాగా పెరిగిపోయాయన్నారు.కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును దెబ్బతీసి, కార్మికులకు సంక్షేమ పథకాలను నిలుపుదల చేసే విధానాలపై పోరాటాలు



మహాసభ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆటో, హాకర్స్, డ్రైవర్స్‌కు సంక్షేమ బోర్డు అమలు చేయాలన్నారు. వీటన్నిటి సాధన కోసం మహాసభలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా కృష్ణా, గుంటూరు జిల్లాల శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు, అధ్యక్షులుగా నేతాజీ స్కూల్ చైర్మన్ కె.తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బోయి సత్యబాబు, కోశాధికారిగా ఇ.వి.నారాయణను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లపై ఎంఎల్ఎ అసత్య ప్రచారం : జనసేన

ప్రజాశక్తి-తిరువూరు: టిడ్కో, జగన్న ఇళ్లపై ఎమ్మెల్యే రక్షణనిధి అసత్య ప్రచారం చేస్తూ పేదలను మోసం చేస్తున్నారని జనసేన పార్టీ



తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త ఉయ్యూరు జయప్రకాష్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలపై, నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లపై తాము సోషల్ ఆడిట్ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసామన్నారు. తిరువూరులో జగనన్న కాలనీల్లో ఇళ్ల 1100 మంది లబ్ధి దారులకు ఇచ్చారని, కానీ 0.5 శాతం కూడా నిర్మాణాలు జరగలేదని చెప్పారు. 67 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తే 48 ఇళ్ల నత్తనడక పనులు జరుగుతుండగా 15 మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే మాత్రం ఇళ్ల పూర్తయ్యాయని అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలతో పేదలు ఇంటి నిర్మాణం చేపట్టలేకపోతున్న విషయం ఎమ్మెల్యేకి తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి రవీంద్ర, నగేష్, తోట రామకృష్ణ, బత్తుల వెంకటేశ్వరరావు, పెరుమాళ్ల మనోజ్, మురళీ

సంపద తయారీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను మంగళవారం జిల్లా కలెక్టర్



డిల్లీరావు, ప్రభుత్వ విప్ ఉదయభాను సందర్శించారు. పెనుగంచిప్రోలులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఆధునికీకరణ చేయడం, రోజు తడి, పొడిచెత్త సెగ్రిగేషన్ చేస్తున్నారని, మడులుగా తయారుచేసి కూరగాయలు, ఆకుకూరలు పండించడం అభినందనీయమని అన్నారు. తయారీ కేంద్రం చుట్టూ నిర్మాణం చేసిన ఫెన్సింగ్‌ను ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రబాబు, ఎమ్మార్వో కే.లక్ష్మీ కళ్యాణి. ఎంపీడీవో ప్రసాద్, వేల్పుల రవికుమార్, ఎంపీపీ మార్కపుడి గాంధీ, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

నాగసాయికి సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యాధరపురం సితార సెంటర్ ప్రాంతానికి చెందిన ఆర్చరీ క్రీడాకారిణి బుడే షణ్ముఖ నాగ సాయి ఇటీవల



గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఆర్చరీ 36వ జాతీయ క్రీడా పోటీలలో ఆంధ్ర రాష్ట్ర తరుపున పాల్గొని సిల్వర్ మెడల్ సాధించింది. ప్రస్తుతం గోవాలో జరగబోయే జూనియర్ జాతీయ క్రీడలలో పాల్గొనేందుకు పార్వతీపురంలో జరిగిన సెలక్షన్స్‌లో ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమెకు మంగళవారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ వెలంపల్లి సాయి అశ్విత చేతుల మీదుగా ఆర్చరీ కాంపౌండ్ బౌ సాధనాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొనకళ్ల విద్యాధరరావు, మైలవరపు దుర్గారావు, గుడిపాటి కిశోర్, షణ్ముఖి తల్లి పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 30, 31వ వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా ఈ ప్రదేశాల్లో డ్రైనేజీ వ్యవస్థ



సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్స్ ద్వారా తెలియడంతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ పందుల రోశయ్య, వెంకట్రావు, వట్టెం మనోహర్, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖాదర్‌బాబు, వైసిపి నాయకులు పటాన్ ఫిరోజ్ ఖాన్, కాశీ కిషోర్, గింజుపల్లి కృష్ణ, మున్సిపల్ డిఇ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్ : పేదల ఆకలి తీర్చేందుకు మొబైల్ అన్న క్యాంటిన్ ఎంతో ఉపయోగపడుతోందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహకారంతో పశ్చిమ నియోజకవర్గంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ మంగళవారం వస్త్రలత శేషమహల్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ నగరంలో రోజుకో ప్రాంతంలో పేదల ఆకలి తీర్చేందుకు మొబైల్ అన్న క్యాంటిన్ ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, గణపా రాము, కొట్టేటి హనుమంతరావు, కామా దేవరాజు, అమానుల్లా, తుపాకుల వెంకటేశ్వర్లు, పేరాబత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో ఎస్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో మండలం ఎంపీపీ చెంబేటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యుత్ శాఖ పూర్తిస్థాయిలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, విద్యుత్ స్తంభాలు విరిగిపోయేలా ఉన్నా పట్టించుకోవడంలేదని ప్రజాప్రతినిధులు తెలిపారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా స్పందించడంలేదన్నారు. అధికారులు ప్రజా సమస్యలను పరిగణనలోనికి తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. అనంతరం జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులయిన ముత్తినేని విజయశేఖర్, డైరెక్టర్ పండగ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎంపిక కాబడిన గంగిపోకు శిరీష రమేష్‌లను సన్మానించారు.





17 నుంచి గొల్లపూడిలో కార్తీక మాసోత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: గొల్లపూడి శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం సన్నిధిలో ఈ నెల 17వ తేదీ నుంచి కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ పాలకవర్గ అధ్యక్షులు గెల్లి మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి జనవరి 13వ తేదీ వరకూ మహాదీపార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 17 నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకూ మండల పూజా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 14వ తేదీ వరకూ అయ్యప్ప, భవానీదీక్షాదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. దాతలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ కార్యదర్శి గెల్లి రమేష్, అన్నదానం కమిటీ కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కమిటీ సభ్యులు సుందరరావు, భారతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఆటల పోటీలు


చందర్లపాడులో...

ప్రజాశక్తి-చందర్లపాడు: మండల కేంద్రమైన చందర్లపాడులోని స్థానిక శాఖ గ్రంథాలయంలో రెండో రోజు గ్రంథాలయ అధికారి ఎస్.కె మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఈటి శ్రీనివాసరావు పాల్గొని టెన్త్ క్లాస్ విద్యార్థులకు క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా తిరువూరు గ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను మండల విద్యాశాఖాధి కారి సోమశేఖర్ నాయక్ ప్రారంభించారు. అంతకుముందు సబ్ జూనియర్స్‌కు మ్యూజికల్ చైర్స్, ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు భారతి మాదకద్రవ్యాల ప్రమాదంపై పాఠకులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆయా గ్రంథాలయాల్లో పుస్తక పఠనం నిర్వహించినట్లు పెనుగోలను, గంపలగూడెం గ్రంథాలయ శాఖల ఇన్చార్జులు జ్యోతిర్మయి, సుంకర వెంకటేశ్వరరావు తెలిపారు.


తిరువూరులో...



నాడునేడు పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో నాడునేడు ఫేజ్ 2లో భాగంగా రూ.29 లక్షలతో మండల ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, రూ.5 లక్షలతో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉదయభాను భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ వెంకట్రామయ్య, జెడ్పీటీసీ నాగమణి, ఎంపీపీ గాంధీ, ధర్మారెడ్డి పాల్గొన్నారు. అలాగే చెరువు కట్ట నుండి కొల్లికుళ్ల వరకు రూ.4.50 కోట్ల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఇంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్సు హాలులో తహశీల్దార్లు, ఇతర



మాట్లాడుతున్న జెసి మహేష్‌కుమార్

అధికారులతో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్సులో ధాన్యం సేకరణ, రీసర్వే, నాడు-నేడు, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు, ఇళ్ల నిర్మాణాలు, ఈక్రాప్, స్పందన అర్జీలు వంటి అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణ నిమిత్తం 316 రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్ల ప్రారంభించామన్నారు. ఆయా రైతు భరోసా కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనాల ఆధారంగా మిల్లర్ల సమన్వయంతో అవసరమైన గోనె సంచులను ఏర్పాటు చేసుకోవాలని తహశీల్దార్లకు సూచించారు. ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాల రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. ధాన్యం లోడింగ్ సమయంలో రైతులకు హమాలి చార్జీలు చెల్లిస్తామన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయినట్లుగా పోస్టర్ల ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. ప్రతి మండలంలో సోమవారం నుండి శనివారం వరకు డయల్ యువర్ తహసిల్దార్ కార్యక్రమం. ఉదయం 9.30 గంటల నుండి ఉదయం 10.30 గంటల వరకు పకడ్బందీగా నిర్వహించాలని, రైతుల సమస్యలకు తప్పని సరిగా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. అందుకు ప్రతి మండలంలో ఫోన్ నెంబర్లతో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో తలెత్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్లకు సూచించారు.రీసర్వే ప్రక్రియను గ్రామాల వారీగా సమీక్షిస్తూ ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, ఒక్కొక్క రెవెన్యూ డివిజన్ పరిధిలో రోజుకు కనీసంగా 40 నుండి 50 ఎకరాల గ్రౌండ్ ట్రూతింగ్, అదే విధంగా 25 ఎకరాల గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తి అయ్యే విధంగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు.మల్టీపర్పస్ ఫెసిలిటి సెంటర్లు, ఇళ్ల నిర్మాణాలు, నాడు - నేడు కార్యక్రమం క్రింద చేపట్టే నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మల్టీపర్పస్ ఫెసిలిటి సెంటర్లకు మొదటి దశలో 4, రెండవ దశలో 5, మూడవ దశలో 88 సెంటర్లకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలన్నారు. జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. నాడు-నేడు కార్యక్రమం క్రింద విధులు విడుదల అయినప్పటికీ 50 శాతం కన్నా తక్కువ ఖర్చు చూపించిన ఇంజనీరింగ్ అధికారులను ఆయన హెచ్చరించారు. ఇసుక, సిమెంటు కొరత వంటివి. లేవని, టెండర్లు ఖరారు అయిన వాటికి పనులను పూర్తి చేయలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీధర్, ఎడి సర్వే గోపాలరాజా, డిపిఓ నాగేశ్వరనాయక్, డిఇవో తాహెరా సుల్తానా, డిసిఓ ఫణికుమార్, తహసిల్దార్లు హరనాద్, రాధిక వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పంపిణీ ప్రభుత్వ లక్ష్యం :కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని నిరుపేదలందరికీ గృహ వసతి కల్పించటమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పమిడిముక్కలలో మంగళవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని



వివరించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. జగనన్న ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కంభం రాంబాబు, మేరుగ లక్ష్మి, కొడెపోయిన కోటేశ్వరరావు, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, మండల వైసిపి నాయకులు యలమంచిలి గణేష్, అక్కినేని సతీష్, యేనుగు మస్తానరావు పాల్గొన్నారు. ఐనంపూడిలో నాడు-నేడులో భాగంగా ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ శంకుస్థాపన చేశారు. సర్పంచ్ యేనుగ బేబీ, అంజిబాబు, తిరుమలశెట్టి బోసు బాబు, పాతూరు రాంబాబు, పెనుమత్స రమేష్, కొడమంచిలి మహేష్, అజీజ్ పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై సహకార బ్యాంకుల చైర్మన్లు, సెక్రటరీలతో సమావేశం జరిగింది. తహశీల్దార్ రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. చైర్మన్ మైనేని కోటేశ్వరావు, మల్లికార్జున రావు, వెంకటేశ్వరరావు, సహకార బ్యాంక్ సెక్రటరీలు సీతారామయ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లా కోర్స్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

లా కోర్సు ఎల్ ఎల్ బి -3వ, బి.ఏ. ఎల్ ఎల్ బి - 3, 7 వ సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.బి. చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ పి.వీర బ్రహ్మచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎల్.సుశీల పాల్గొన్నారు. కోర్సు ఎల్ ఎల్ బి 3వ, బి.ఏ. ఎల్ ఎల్ బి-3, 7 వ సెమిస్టర్ పునఃమూల్యాంకనం కోసం ఈనెల 29వ తేదీలోగా ఫీజు చెల్లించాలని కోరారు. వివరాలను వెబ్సైట్లో (www.kru.ac.in) పొందుపర్చామని పరీక్షల నియంత్రణాధికారిగా పి.వీర బ్రహ్మచారి తెలిపారు.

పేద వికలాంగ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

ప్రజాశక్తి-పమిడిముక్కల

పేద వికలాంగ విద్యార్థులకు ఉచితంగా స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నామని మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు మేకా రామారావు తెలిపారు. మండల కేంద్రమైన పమిడిముక్కలలోని జీసస్ కాన్వెంట్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జీసస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేదలకు వివిధ రూపాల్లో సహాయం చేస్తున్నామన్నారు. వికలాంగులు, అనాథలకు అండగా ఉంటున్నామన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో వివిధ ప్రమాదాల్లో నిరాశ్రయులైన వారికి కూడా ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం శ్రీకాకుళం పంచాయతీ పరిధిలోని సూరపనేనిపాలెనికి చెందిన ఎంపీపీ పాఠశాల ఎదురుగా సిమెంట్ విద్యుత్ స్తంభం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా తయారైంది. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని సూరపనేనిపాలెం ఎంపిపి పాఠశాల హెచ్ఎం బొకినాల కృష్ణ స్తంభాన్ని వెంటనే తొలగించి మరొక స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏఈ రవి కుమార్‌కి మంగళవారం అర్జీ ఇచ్చారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులు నిత్యం ఆడుకోవడంతో పాటు చుట్టుపక్కల సంచరిస్తూ ఉంటారు. శిథిలావస్థకు చేరిన స్తంభం ఏ సమయంలో కూలిపోతుందో, విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంభవిస్తోందోనని నిత్యం భయాందోళనకు గురువుతున్నామని తెలిపారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ రవి మాట్లాడుతూ సంఘటన స్థలాన్ని పరిశీలించి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.



ఆశా ఉద్యోగుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించిన సమాచారాన్ని సమాజానికి అందించటంతో పాటు , ప్రజలకు వాటి పట్ల



దుస్తులు పంపిణీచేస్తున్న గీతాభాయి

అవగాహన కల్పించటానికి కృషి చేస్తున్న ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని 3006 మంది ఆశా ఉద్యోగులకు ఒక్కొక్కరికి ఒక జత చొప్పున ఏకరూప దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గీతాభాయి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రవేశపెట్టి అమలు చేయుచున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించిన సమాచారాన్ని సమాజానికి అందించటంతోపాటుగా, ప్రజలకు వాటి పట్ల అవగాహన కల్పిస్తూ అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. మాతా, శిశు సంరక్షణ సేవలు , వ్యాధి నిరోధక టీకాలు, కీటక జనిత వ్యాధుల నియంత్రణ, అసంక్రమణ, సంక్రమణ వ్యాధులను గుర్తిస్తున్న ఆరోగ్య సిబ్బందికి ప్రాథమిక స్థాయిలో తగిన తోడ్పాటును అందించటం కోసం ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక్కరు చొప్పున ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. వైద్య, ఆరోగ్య పరిస్థితులపై తక్షణమే ప్రాథమిక సమాచారాన్ని ప్రభుత్వానికి అందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ఆశా కార్యకర్తలు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యామిలీ డాక్టర్ విధానం, నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయభారతి, దీవెనమ్మ, డిపిహెచ్ఎన్ఓ వాణిశ్రీ, ఆరోగ్య విద్యా బోధకురాలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దంత సంరక్షణను అలవర్చుకోవాలి



ప్రజాశక్తి-ఉయ్యూరు

శరీరంలో అవయవాలతో పాటు దంతాలు ఆరోగ్యంగా ఉండే అలవాట్లు, జాగ్రత్తలు చిన్ననాటి నుంచి అలవరుచుకుని ఆరోగ్య వంతులుగా ఎదగాలని రెయిన్ బో డెంటల్ కే ర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షేక్ ఖాజా అన్నారు. శ్రీ చైతన్య స్కూలులో మంగళవారం నిర్వహించిన స్మార్ట్ లివింగ్, హెల్దీ లైఫ్ - హెల్దీ మైండ్స్ కార్యక్రమంలో ఖాజా ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు, టూత్ పేస్ట్ అందజేశారు. నోటిలో ఉన్న పళ్ళు, దంతాలు రోజుకు రెండు సార్లు శుభ్రపరచుకోవాలని, స్వీట్లు, చాకెట్లు తినడం వల్ల పళ్ళు పుచ్చిపోయే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలలో నిర్వహించిన నాసా కిట్లు విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్మె మెంట్ కాంటెస్టో పాల్గొని పలు బహుమతులు గెలుచుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా 17 మంది విద్యార్థులు రెండు బృందాలుగా ఏర్పడి స్పేస్ కాలనీ-రాయన్, స్పేస్ హోటల్ అనే అంశంపై పరిశోధనలు జరిపి వాటిని నేషనల్ ఏరోనాటిక్, స్పేస్ అడ్మినిస్ట్రేషన్‌కు పంపుతామన్నారు. స్కూల్ ఏజీఎం మురళీకృష్ణ, రీజినల్ ఇన్‌ఛార్జి ధీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి

మండల పరిధిలోని కోసూరు వారి పాలెం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం కోసూరు శ్రీనివాసరావు (38) సహజ హఠాన్మరణం చెందారు. వైఎస్సార్ బీమా పథకం కింద రూ.లక్ష మంజూరైనట్లు గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ బి. కుటుంబరావు



నగదును అందజేస్తున్న సర్పంచ్ కోసూరు అనూష

తెలిపారు. తక్షణ సహాయంగా మృతుని భార్య జయసుధకు గ్రామ సర్పంచ్ కోసూరు అనూష మంగళవారం రూ10 వేలు మట్టి ఖర్చుల నిమిత్తం భీమా నగదును అందజేశారు. మిగిలిన భీమా సొమ్ము మృతుడు శ్రీనివాసరావు భార్య ఖాతాలో జమ అవుతుందనీ గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ కుటుంబరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు, గ్రామ వైసిపి కన్వీనర్ గరికపాటి రేణుకయ్య, కోసూరు శివ నాగ మల్లేశ్వరరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండలం రేమాలవారిపాలెంలోని శ్రీ సువర్చలా సమేత అభయాంజనేయ ఆలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ హనుమాన్ చాలీసా పూజా పారాయణం జరిగింది. 170 మంది మహిళలు ఈ పూజలో పాల్గొన్నారు. రేమాల రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 11 పర్యాయాలు చాలీసా పూజా పారాయణం నిర్వహించారు.

కృష్ణ మృతికి పలువురు సంతాపం

ప్రజాశక్తి - పెడన, అవనిగడ్డ, విజయవాడ : ప్రముఖ చలన చిత్ర నటుడు, నిర్మాత, సూపర్ స్టార్ ఘట్టమనేని కష్ణ మృతికి రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సంతాపం తెలిపారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడుగా, నిర్మాణ సంస్థ అధినేతగా, తెలుగు సినిమా రంగానికి ఐదు దశాబ్దాలపాటు ఆయన అందించిన సేవలను మంత్రి జోగి రమేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కృష్ణ మరణం పట్ల మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సంతాపం తెలిపారు. 1975లో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభకు నిధులు సేకరించడంలో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1977లో అవనిగడ్డలో జరిగిన రాష్ట్ర నాటకోత్సవాలకు తన సతీమణి విజయనిర్మలతో కలిసి వచ్చారని, ఆరోజు తమ గహంలో ఆతిథ్యం స్వీకరించారని గుర్తుచేసుకున్నారు. 1977లో వచ్చిన దివి సీమ ఉప్పెన బాధితులకు రూ.10 వేల విరాళం ప్రకటించడమే కాకుండా లక్ష రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారని తెలిపారు. ఏడాదిపాటు తనకు వచ్చే ఆదాయంలో పది శాతం బాధితులకు అందజేసిన దయార్ద్ర హదయులని కొనియాడారు. జయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) సంతాపం తెలిపారు.

తోటల్లో కార్తీక వన భోజనాల సందడి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలోని నున్న గ్రామంలో మంగళవారం కూడా కార్తీక వన సమారాధనల సందడి కొనసాగింది. కౌండిన్య సేవా సమితి, ఈ జోన్ సెక్యూరిటీస్ సంయుక్తంగా నున్నలోని మామిడి తోటలో కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా కౌండిన్య సేవా సమితి అధ్యక్షుడు చలపాటి వెంకటేశ్వరరావు జన్మదినోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆయనతోపాటు మాజీ కార్పొరేటర్, ఆయన భార్య చలపాటి లలితాదేవిని ఘనంగా సత్కరించారు. అనంతరం కౌండిన్య సేవా సమితి సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేశారు.

విజయవాడ రైల్వే ఉద్యోగికి 'శ్రేష్ట దివ్యాంగజన్' జాతీయ అవార్డు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : విజయవాడ రైల్వే డివిజన్ కమర్షియల్ డిపార్టుమెంట్ బుకింగ్ సూపర్‌వైజర్ సుబ్బయ్య తిరుమలై కుమార్‌కు 2021 సంవత్సరానికి 'శ్రేష్ట దివ్యాంగజన్' జాతీయ అవార్డు లభించింది. వ్యక్తిగత స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌కుగాను సామాజిక న్యాయం, సాధికారికత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వికలాగుల సాధికారికత విభాగం (దివ్యాంగజన్) ఈ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడ డిఆర్‌ఎం శివేంద్రమోహన్ ఆయనను అభినందించారు. సుబ్బయ్య అంతర్జాతీయ పారా స్పోర్ట్స్‌మెన్ ఆసియా పారా గేమ్స్‌కు 6 సార్లు, కామన్ వరల్డ్ వెల్త్ గేమ్స్‌కు 2సార్లు భారతదేశానికి ప్రాతినిథ్యం వహించారు. స్విమ్మింగ్, అథ్లెటిక్, ఆర్చరీ పోటీల్లో ఐసిపి ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు అంతర్జాతీయ ఈవెంట్లలో 11 బంగారు, 5 రజత, 4 కాంస్య పతకాలు, జాతీయ పోటీల్లో 28 బంగారు పతకాలు, 7 రజత, 4 కాంస్య పతకాలు గెలుచుకున్నాడు.

జగనన్న ఇళ్లపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : పేదలందరికీ జగనన్న ఇళ్ల పథకానికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో మంగళవారం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ సమీక్ష నిర్వహించారు. జగనన్న గహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి పేదలందరికీ జగనన్న ఇళ్ళు అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో విజయవాడ నగరానికి సంబంధించి లేఅవుట్ల స్థలాల లబ్ధిదారుల వివరాలు, గహ నిర్మాణాల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. లే అవుట్లలో అంతర్గత రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్, స్పెషల్ ఆఫీసర్లు, ఎపి హౌసింగ్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పుస్తకం ప్రాణవాయువు లాంటిది

ఎపి తెలుగు, సంస్కృత అకాడమీ సభ్యులు కప్పగంతు రామకృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : పుస్తకం మనిషికి ప్రాణవాయువు లాంటిదని ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ సభ్యులు కప్పగంతు రామకష్ణ అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో 'కవిస్వరం' పేరుతో జరిగిన కవి సమ్మేళనంలో ఆయన ఖ్య అతిథిగా మాట్లాడుతూ ఈ బుక్స్ ఎన్ని చదివినా రాని అనుభూతి ఒక పుస్తకం వల్ల కలుగుతుందని, అసలు పుస్తకం చేతపడితేనే ఒక ప్రత్యేకత ఏర్పడుతుందని అన్నారు. రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు నిన్నటి తరానికి రేపటి తరానికి మధ్య వారధి అని అన్నారు. ప్రతిఒక్కరూ పుస్తకం చదివితే అశేషమైన విజ్ఞానం లభిస్తుందన్నారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయం అధికారి అల్లూరి రామచంద్రుడు, చలపాక ప్రకాష్, ఎస్‌ఎం సుభాని నిర్వహించారు. అనంతరం కోపూరి పుష్పా దేవి నిర్వహణలో జరిగిన కవి సమ్మేళనంలో కవులు తమ కవితలు వినిపించారు. కవులను రచయితల సంఘం పక్షాన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వెన్న వల్లభరావు శాలువాలతో సత్కరించారు.

పుస్తక ప్రదర్శన

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఠాగూర్ స్మారక గ్రంథాలయ సంస్థలో మంగళవారం కూడా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని గ్రంథాలయ సంస్థ కష్ణాజిల్లా చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

IN THE COURT OF THE XIII ADDL DISTRICT JUDGE:KRISHNA, VIJAYAWADA
O.S.No:62/2022

Between:
1.Aripaka Kasi Viswanadham
2.Mohammad Kabeer Pasha ...Plaintiffs
And
Patibandla Mangamma W/o Durga Naga Prasad Rao, Brahmana veedhi, Vijayawada-1 ...Defendant

పై నెంబరు ప్రతివాది, వాద్లు పేరుల మీద వ్రాయించి ఇచ్చిన విక్రయ ఖరారు ఎగ్రిమెంటు షరతులు, ఈ నెంబరు ప్రతివాది అమలు చేయనందున, ఈ నెంబరు వాద్లు సదరు ఎగ్రిమెంటు షరతులు అమలు పర్చుమని కోరుతూ ఈ నెంబరు ప్రతివాదిపై దావా దాఖలు చేసియున్నారు. సదరు ప్రతివాదికి ఏమైనా అభ్యంతరములు ఉన్నఎడల ది.13-12-2022 ఉదయం 10-30గం॥కు పై కోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనవలయును. లేనిఎడల మీ పరోక్షమందు తీర్మానింపబడును.
విజయవాడ.
ది.10-11-2022

ఇట్లు
BEERAM SUBBARAO,
Advocate For Plaintiff.

మొదటి పేజీ తరువాయి

ఉద్ధృత పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

వారం వారం అప్పులు కట్టడానికి రోజువారీ 30 కిలో మీటర్లు ఆటోల్లో ప్రయాణించి రెండు మూడు వందల రూపాయల కూలికి పనిచేస్తున్నారని చెప్పారు. బడ్జెట్లో కేంద్రం తగినన్ని నిధులు కేటాయించకుండా ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఉపాధి కూలి సకాలంలో చెల్లించడం లేదన్నారు. డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో జంగారెడ్డి గూడెంలో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి మాట్లాడుతూ పేదల కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మద్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఆర్థిక సంక్షోభంతోపాటు సామాజిక సంక్షోభం కూడా తీవ్రమవుతోందన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పాగోలు రమేష్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శులు జ్యోతి, పవన్ సౌహార్ద సందేశాలిచ్చారు. యద్దనపూడి మధు, శీలం ప్రకాశరావు, కె.మేరిమ్మ ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

పలువురు నేతలకు మహాసభ సంతాపం

ప్రతినిధుల సభలో ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలోని 17 మండలాల నుంచి 130 మంది ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత గుంటూరు బాపనయ్య చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి, వీసా కోటేశ్వరరావు చిత్రపటానికి ఆర్.రఘు, చేబ్రోలు భాస్కరరావు చిత్రపటానికి అజ్మీర్ వెంకటేశ్వరరావు, కైలే వెంకట్రావ్ చిత్రపటానికి అబ్దుల్ బారీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల కాలంలో మృతిచెందిన నాయకులకు ఎం.ఆంజనేయులు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది. వ్యకాస జిల్లా కార్యదర్శి మురాల రాజేష్ ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు చర్చించారు. 17 మండలాలకు చెందిన 17 మంది చర్చల సారాంశాన్ని వివరించారు.

నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శీలం ప్రకాశరావు, మురాల రాజేష్
25 మందితో జిల్లా నూతన కమిటీ

వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ద్వితీయ మహాసభ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శీలం ప్రకాశరావు, మురాల రాజేష్‌లను ఎన్నుకుంది. 25 మందితో జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. 11 మందిని జిల్లా ఆఫీసు బేరర్లుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శీలం ప్రకాశరావు, కార్యదర్శిగా మురాల రాజేష్, ఉపాధ్యక్షులుగా ఆర్.రఘు, వై.మధు, ఎ.తిరుపతిరావు, కె.మేరిమ్మ, సహాయ కార్యదర్శులుగా అజీర్ వెంకటేశ్వరరావు, అబ్దుల్ బారీ, బండి ఆదిశేషు, ఎన్.చంద్రశేఖర్, ఎం.ఆంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయండి

ఫామ్-6,7,8 ఆర్జీలపై బూత్ లెవల్ అధికారులు వివరాలను రిజిష్టర్లలో నమోదు చేయాలన్నారు. భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు తలఎత్తకుండా ఉండేందుకు రికార్డులు, రిజిష్టర్లు ఉపయోగపడాతాయన్నారు. ఓటర్ డేటాకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ నిర్ధేశించిన గడువులోగా పూర్తి కావాలన్నారు. ఆధార్ వివరాలు అందించడం తప్పనిసరికాదని, అయితే ఆధార్ కాకుండా ఇతర ఫోటో గుర్తింపు వివరాలను అందచేయవచ్చుననే సమాచారాన్ని తెలపాలన్నారు. నియోజకవర్గ స్థాయిలోని ఇఆర్‌వోలు, ఎఇఆర్‌వోలు, జెండర్ రేషియో, ఇపి రేషియోలు సరిగా ఉండేలా చూడాలన్నారు. ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించుకుని 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు నమోదు అయ్యేలా చూడాలన్నారు. స్వీప్ కార్యకలాపాల ద్వారా యువ ఓటర్ల నమోదు పై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రకటించిన మూసాయిదా ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను క్లయిమ్స్‌ను పరిష్కరించి 2023 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాకు సిద్దం చేయాలని జిల్లా రోల్ అబ్జర్వర్ యం.వి. శేషగిరిబాబు అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 23 లక్షల 46 వేల 711 జనాభాకు గాను, 16 లక్షల 47 వేల 571 ఓటర్లు నమోదు అయి ఉన్నారని, దీని ప్రకారం జెండర్ రేషియో 1030, ఇపి రేషియో 702 గా నమోదు అయి సంతృప్తి కరంగానే ఉందన్నారు. ఇపి రేషియో రూరల్ నియోజకవర్గాలలో ఆశించిన స్థాయిలోనే ఉందని, తక్కువగా నమోదు అవుతున్న విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. మూసాయిదా ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించి డిసెంబర్ 8వ తేది వరకు క్లయిమ్స్ అభ్యంతరాలను స్వీకరిస్తున్నామన్నారు. ఈనెల 19, 20 తేదీ, డిసెంబర్ 3,4 తేదిలలో స్పెషల్ క్యాంపైన్ పై విసృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 26వ తేదీలోపు నేటి వరకు నమోదు అయిన 5,784 పెండింగ్ క్లయిమ్స్‌ను, అభ్యంతరాలను పరిష్కరించి వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్దం చేస్తున్నామని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, తిరువూరు ఆర్‌డివో వై వి ప్రసన్నలక్ష్మి, నందిగామ ఆర్‌డివో ఎ రవీంద్రరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ IV సీనియర్ సివిల్ కోర్టు
F.D.P 13 OF 2021 in O.S 867/2009

బిట్వీన్:
తంగెళ్ళమూడి ఝాన్సిరాణి ...పిటీషనర్
మరియు
కోటప్రోలు చిటి వెంకయ్యానాయుడు(డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
To,
Smt, పెనుగంచిప్రోలు లీలా కుమారి,
భర్త యుగంధర్‌రావు, F.107, Venkata Noves Apartments, Opp.Andhra Hospitals, Gollapudi, NTR(Dt)

పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు మీరు సమన్లు తీసుకొనకపోవటం చేత మీకు ఈ నోటీసు, పేపరు పబ్లికేషన్ ద్వారా కోర్టువారి ఆర్డరు ప్రకారం తెలియజేయునది ఏమనగా, పై దావాలో పిటీషన్ ది.28-11-2022 కి వాయిదా ఉన్నది. కావున సదరు తేదిన ఉ॥10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసిందిగా కోర్టువారి ఆదేశము. లేనిచో కోర్టు మీకు పరోక్షముగా తీర్మానంచేసెదరు.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
విజయవాడ
ది.14-11-2022.

జె.రామకృష్ణ శర్మ,
జె.వెంకటేశ్వర ప్రసాద్,
పిటీషనర్ తరపు న్యాయవాదులు.

మహారాజశ్రీ విజయవాడ IV సీనియర్ సివిల్ కోర్టు
I.A 34/2021 in O.S 867/2009

బిట్వీన్:
తంగెళ్ళమూడి ఝాన్సిరాణి ...పిటీషనర్
మరియు
కోటప్రోలు చిటి వెంకయ్యానాయుడు(డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
To,
Smt, పెనుగంచిప్రోలు లీలా కుమారి,
భర్త యుగంధర్‌రావు, F.107, Venkata Noves Apartments, Opp.Andhra Hospitals, Gollapudi, NTR(Dt)

పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు మీరు సమన్లు తీసుకొనకపోవటం చేత మీకు ఈ నోటీసు, పేపరు పబ్లికేషన్ ద్వారా కోర్టువారి ఆర్డరు ప్రకారం తెలియజేయునది ఏమనగా, పై దావాలో పిటీషన్ ది.28-11-2022 కి వాయిదా ఉన్నది. కావున సదరు తేదిన ఉ॥10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసిందిగా కోర్టువారి ఆదేశము. లేనిచో కోర్టు మీకు పరోక్షముగా తీర్మానంచేసెదరు.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
విజయవాడ
ది.14-11-2022.

జె.రామకృష్ణ శర్మ,
జె.వెంకటేశ్వర ప్రసాద్,
పిటీషనర్ తరపు న్యాయవాదులు.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 39/2017

కటికి సత్యనారాయణ .....వాది
వర్సెస్
కటికి తిరుపతి మరియు ఒకరు ...... ప్రతివాదులు
టు,
డి2.
గుడెభారతి, తండ్రి: ప్రసాదరావు, హిందూ
జనార్ధనపురం గ్రామం మరియు పోస్టు
గుడివాడ మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు దావాను వాది మీ పైన దావా షెడ్యూలు భూమిని గురించి భాగపరిష్కారం నిమిత్తం దావా దాఖలు చేసి ఉన్నాడు. ఈ దావా నందు 2వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకుని తిరుగు చున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసి యున్నారు. కావున వాయిదా 30-11-2022వ తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 30-11-2022 **ఆర్‌వి.నాగేశ్వరశాస్త్రి**
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ విజయవాడ 6వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు
O.S.No.61/2021

Between:
Mannem Narayana Rao ...Plaintiff
And
M/s.Goodwill Developers(Regd.No.122/2015), Nandigama, Krishna District, Rep.by its Managing Partner, Kongara Mohana Murthy and 6 others ...Defendants
5వ ప్రతివాది: శ్రీమతి గొల్లపూడి రామతారకం, భర్త లేటు అప్పారావు, డోర్ నెం:19-49, భారత్ టాకీస్ రోడ్డు, నందిగామ టౌన్ మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా.
6వ ప్రతివాది: శ్రీ గొల్లపూడి రాజేష్, తండ్రి లేటు అప్పారావు, డోర్ నెం:19-49, భారత్ టాకీస్ రోడ్డు, నందిగామ టౌన్ మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా.
7వ ప్రతివాది: శ్రీ గొల్లపూడి చైతన్య, తండ్రి లేటు అప్పారావు, డోర్ నెం:19-49, భారత్ టాకీస్ రోడ్డు, నందిగామ టౌన్ మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా.

పై నెంబరు గల దావాలో 5 టు 7 ప్రతివాదులు పై కోర్టునకు హాజరు నిమిత్తం వాయిదా ది.25-11-2022వ తేదీకి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు కానీ లేదా మీ న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు నందు హాజరు కాగలరు. లేనిచో పరోక్షముగా తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది.25-11-2022

ఇట్లు
శ్రీ పి.యన్.పి.కె.తిలక్
వాది తరపు న్యాయవాది,
డో నెం.29-1-12, శేషాద్రిశాస్త్రి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-2.
ఫోన్ : 94401 97815

దాళ్వా సాగు కోసం ఆరోరోజూ రైతుల దీక్షలు

ప్రజాశక్తి-బంటుమిల్లి

సాగునీటి కోసం రైతులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి ఆరో రోజుకు చేరాయి. రైతు సంఘం జెండాలను రైతు సంఘం బంటుమిల్లి సీనియర్ నాయకుడు సుజ్ఞానం జనార్ధనరావు, ములపర్రు యవరైతు ముంగినేని కుమార్ స్వామి ఎగరవేశారు. ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల గురించి కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు ఆవిష్కరించారు. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన రైతులు రిలే నిరాహార దీక్షల్లో కూర్చున్నారు. నీలిపూడి, పెందుర్రు, ములపర్రు, ఆర్తమూరు, బంటుమిల్లి



దీక్షల్లో కూర్చున్న రైతులు

గ్రామాలకు రైతులు మద్దతుగా తరలివచ్చారు. పెడన నియోజవర్గం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందున దాళ్వా సాగునకు సాగునీరు ఇవ్వాల్సిందేనని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సాగునీరు విడుదల చేసే వరకూ తమ ఉద్యమం కొనసాగుతుందని రైతుసంఘం నాయకులు, రైతులు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం బంటుమిల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి శివరామ్‌ప్రసాద్, వంగల రాజు, సమ్మిట నాంచరయ్య, పిన్నింటి జోష్, పత్తికొండ, బుద్దన శ్రీనివాసరావు, గుండా బత్తుల బ్రహ్మయ్య, పుప్పాల సూర్యనారాయణ, పొదిలి వెంకటేశ్వరరావు, సుజ్ఞానం జనార్ధనరావు, వెంట్రపాటి నాగబాబు, పాశం సూర్యచంద్రరావు, వీరంకి కోటేశ్వరావు, గౌరిశెట్టి వెంకట నారాయణ, దూతల మురళి, రైతులు పాల్గొన్నారు.

వ్యర్థాలను తొలగించండి మహాప్రభో..!

ప్రజాశక్తి-పెడన

పెడన పట్టణంలో 11వ వార్డు చెంచుల కాలనీలో ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేస్తుండటంతో దుర్గంధంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దోమల విజృంభణ, పందుల స్వైర విహారం, మురుగు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యర్థాలతో తరచూ రోగాల భారిన పడుతున్నామనీ, తమను ఆదుకోవాలని కోరుతూ చెంచులకాలనీ వాసులు సోమవారం స్పందనలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలతో అనునిత్యం ఆసుపత్రుల పాలవుతున్నామని తెలిపారు. వెంటనే జనావాసాల మధ్యలో వ్యర్థాలు నిల్వ చేసిన వారిపై తగిన చర్యలు



తీసుకొని వెంటనే శుభ్రపర్చాలని ఆ కాలనీ వాసులు అధికారులను వేడుకుంటున్నారు. ఇదేమని ప్రశ్నించిన కాలనీ వాసులుపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వ్యాపారి పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సైతం ఫిర్యాదు చేశామని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

కూలీలకు ఉపాధి పనులు చూపాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ కాటూరి వరప్రసాద్ అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై మంగళవారం గ్రామ సభ జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే 33 పనుల గురించి వివరించారు. రూ.15 లక్షల అంచనాలతో గ్రామ సభ ఆమోదించింది. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబం పనిలేని రోజుల్లో ఉపాధి హామీ పనికి హాజరైతే వేతనం పొందొచ్చునని పేర్కొన్నారు. ప్రతిరోజూ గరిష్టంగా రూ.257 కూలిలకు చెల్లిస్తారని పేర్కొన్నారు. గ్రామంలో అంతర్గత అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్లు మెట్లు జయరాజు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు హాజరయ్యారు.

వేగంగా అభివృద్ధి పనులు : పేర్ని



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న పేర్ని నాని

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మౌలిక వసతుల కల్పనకు వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఆయన 42వ డివిజన్ బలరామునిపేటలో రామాలయం వరకు 15 వ ఆర్థిక సంఘ నిధులతో 260 మీటర్ల సిమెంట్ రోడ్డును రూ.27.39 లక్షలతో, ఇదే డివిజన్లో ఆంజనేయ స్వామి ఆలయం నుంచి వీధి దీపాల కూడలి వరకు రూ.20.94 లక్షలతో మరో 184 మీటర్ల సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన 48వ డివిజన్ లో లైటింగ్ సెంటర్‌కు ఎదురుగా ఉండే రోడ్డులో రూ.5.50 లక్షల వ్యయంతో 190 మీటర్ల పొడవు, 0.30 మీటర్ల వెడల్పు గల సీసీ డ్రైన్, కల్వర్టు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పేర్ని నాని శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. తర్వాత ఎమ్మెల్యే పేర్ని నాని 13వ డివిజన్ బచ్చుపేట ప్రాంతంలో రూ.2 లక్షలతో సిమెంట్ రోడ్డు, రూ.12 లక్షలతో డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వసతులలేమి గత కొంతకాలంగా వేధిస్తోందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని రోడ్లను సుందరంగా తీర్చిదిద్దటమే తమ ధ్యేయమన్నారు. తనతోపాటు పట్టణాభివృద్ధే లక్ష్యంగా , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. అందరూ పారిశుధ్యం, రోడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్, మురుగు కాలువల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, షేక్ సిలార్ దాదా, లంకె వెంకటేశ్వరరావు(ఎల్వియార్), చిటికెన నాగేశ్వరరావు, పల్లె శేఖర్, తిరుమలశెట్టి ప్రసాద్, మహమ్మద్ సాహెబ్, మరీదు నాగరాజు, కేసన నాని, ఐనం తాతారావు, గౌరీ హరి, పర్ణ సతీష్ , మహమ్మద్ రఫీ, ఏకశిరి వెంకటేశ్వరరావు, పరింకాయల విజయ్ చందర్, కాగిత జవహర్ (బున్ని), శ్రీరామ్ చిన్నా, తదితర కార్పొరేటర్లు, మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్లు బేతపూడి రవి, మట్టా తులసమ్మ నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, ఏఇ సతీష్ చంద్ర, వివిధ డివిజన్ల సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నోబుల్ కళాశాలలో డిగ్రీ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఒరిజినల్ మార్క్‌ల లిస్టులు తక్షణమే అందజేయాలని మంగళవారం కృష్ణా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఎం. రామిరెడ్డికి కృష్ణాజిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ నోబుల్ కాలేజీలో డిగ్రీ కోర్సు పూర్తి చేసుకుని ఒరిజినల్ మార్క్ లిస్టులు అందక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కళాశాల, యూనివర్శిటీల నుంచి సరైన సమాధానం లేకపోవడంతో విద్యార్థులు గందరగోళానికి గురౌతున్నారన్నారు. రెండు, మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించి విద్యార్థులకు ఒరిజినల్ డిగ్రీలు అందజేయడం జరుగుతుందని రిజిస్ట్రార్ పేర్కొన్నట్లు శేకుబోయిన తెలిపారు.

ముస్తాబాదలో ఉపాధి కూలీల ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాదలో ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఎఫ్ఏ కైలే ప్రసన్నకుమారి అవినీతికి పాల్పడినట్లు కూలీలు చేసిన ఫిర్యాదు పై మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటేశ్వరరావు బహిరంగ విచారణ చేపట్టారు. కూలీలు కోరేటి చిట్టిబాబు, ఇశ్రాయేలు, కూరపాటి మాణిక్యం లు ఫీల్డ్ అసిస్టెంట్ కైలే ప్రసన్న కుమారి పనికి రాని వారికి అటెండెన్స్ వేసి లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆమె అకౌంట్లో గత కొన్ని ఏళ్లుగా కలిపి రూ.1.51 లక్షలు జమ చేసుకున్నట్లుగా చెప్పారు. ఇది తప్పు కాదా అని అధికారులను ప్రశ్నించారు. కైలే అజయ్ కుమార్ ఖాతాలో రూ.1057, యనమల శ్రీనివాస్ ఖాతాలో రూ.51 వేలు, కైలే జయలక్ష్మి ఖాతాలో రూ.23 వేలు వేసినట్లుగా ఫిర్యాదు చేశారు. వీరంతా ఏ రోజు ఉపాధి పనికి రాలేదని అధికారులకు తెలిపారు. ఆ తర్వాత విచారణ అధికారి వెంకటేశ్వరరావు కొంతమందిని పిలిపించి మీకు ఖాతాలో డబ్బులు పడ్డాయా? లేదా?, పనులకు వెళ్లారా? లేదా? అని అడగ్గా తాము పనులకు వెళ్ళామని వారు చెప్పడంతో రికార్డు చేసుకున్నారు. ఫిర్యాదు దారులు చెప్పిన దాంట్లో వాస్తవం లేదని అధికారులు రూఢీ చేసుకున్నారు. అయితే ప్రసన్నకుమారి చెప్పిన విధంగానే అధికారులు కూడా వింటున్నారంటూ ఫిర్యాదుదారులు మండిపడ్డారు. అధికారుల విచారణ సరిగా లేదంటూ బాయ్ కట్ చేసి పక్కకు వెళ్లి



పోయారు. దీంతో అధికారులు తమ విచారణను ముగించుకుని వెళ్లిపోయారు. ఆ తర్వాత ఉపాధి కూలీలు అధికారుల వైఖరి సరికాదంటూ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పనులకు రాకున్నా వారి ఖాతాల్లో డబ్బులు వేసిన వారిని వివరాలు మసిపూసి మారేడుగా చేశారని ఇశ్రాయేల్ ఆరోపించారు. ఎఫ్ఏ ఖాతాలో డబ్బులు వేయకూడదని నిబంధన ఉన్నా ఆమె ఖాతాలో డబ్బులు ఎందుకు వేశారని అడిగినా అధికారులు సరిగా సమాధానం చెప్పలేదని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల నికిత, వి.అనిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఉపాధి పథకం ఏపీఓ, గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ కూడా హాజరయ్యారు.

ఎంపిడిఓ వివరణ : ముస్తాబాదలో ఎఫ్ ఎ ప్రసన్నకుమారిపై చేసిన ఆరోపణలలో వాస్తవం కనిపించలేదని చెప్పారు. ఫిర్యాదుదారులు చెప్పిన పేర్లు పరిశీలించగా వారు పనికి వచ్చినట్టుగా తమకు చెప్పారని తెలిపారు.

క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కోడూరు

అవనిగడ్డ నియోజకవర్గ స్థాయిలో క్రికెట్ టీం సెలక్షన్స్ కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలా రమణ వహించారు. పరిసే మాధవరావు రిబ్బన్ కట్ చేసి సెలక్షన్స్ ట్రైల్స్ ప్రారంభించారు. సెలక్షన్స్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా



క్రీడాకారులకు దుస్తులు పంపిణీచేస్తున్న విస్సంశెట్టి నాగరాజు

సింహాద్రి వికాస్ హాజరై ఎంపికైన క్రీడాకారులకు లక్ష్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ విస్సంశెట్టి నాగరాజు స్పాన్సర్ చేసిన స్పోర్ట్స్ డ్రెస్‌ను క్రీడాకారులకు బహుకరించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ప్రతిభతో క్రికెట్ ఆడి జిల్లా పోటీల్లో పాల్గొని బహుమతులు గెల్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బడే గంగాధర్, గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వెన్న ప్రసాద్, పాఠశాల పిఎంసి ఛైర్మన్ గల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎన్ బి గోపాల్, చల్లపల్లి సబ్ జోన్ అధ్యక్షులు కోసూరు పూర్ణచంద్రరావు, మండల స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి బడే.వెంకటేశ్వరావు, ఫిజికల్ డైరెక్టర్లు జి.మారుతి జి ఎల్ ప్రసాద్, రామకృష్ణ చిన్ని, మండల విద్యాశాఖ అధికారి టీవీఎం రామదాసు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు అలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ పట్టణంలో గత నాలుగేళ్లుగా మంచినీటి సమస్యలు కొనసాగుతున్నాయనీ, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నా రక్షిత మంచినీటిని సరఫరా చేయటంలో అధికార యంత్రాంగం విఫలమవుతున్నారని విమర్శించారు. మచిలీపట్నం ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నానిలు వాటర్ ట్యాంక్‌కు ప్రారంభోత్సవం చేశారన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి గుడివాడ పట్టణంలో మురికినీరు వస్తుందని కొత్తగా అమృత స్కీం కింద పైప్ లైన్లు ఏర్పాటుచేశారన్నారు. కానీ కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. అందువల్ల కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరే మంచినీరుగా సరఫరా అవుతోందన్నారు. గుడివాడ పట్టణంలో రెండు మంచినీటి చెరువులు ఉన్నాయనీ, అయినా రెండు పూట్లా మంచినీటిని అందించటంలో మున్సిపల్ అధికారులు విఫలం అవుతున్నారన్నారు. నాలుగు రోజులుగా కొన్ని వార్డుల్లో మంచినీటి సరఫరా లేకపోవటంతో ఆయా ప్రాంత ప్రజానీకం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.రజిని, హాఫీజ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీల్లో చెత్తాచెదారం తొలగింపు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం జాతీయ రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను మంగళవారం అధికారులు చేపట్టారు. జేజే రావు కాంప్లెక్స్, అలంకార్ బేకరీ ఏరియాలో డ్రైనేజీలోని మట్టిని యంత్రంతో తొలగించారు. తర్వాత ఆ మట్టిని ట్రాక్టర్‌లోకి ఎత్తి ఆగిరిపల్లి రోడ్డులో పారేస్తున్నారు. డ్రెయినేజీ శిథిలంకావటంతో మురుగునీరు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పడంతో వార్డు మెంబర్లు స్పందించి పంచాయతీ దష్టికి తీసుకెళ్లారు. పాలకవర్గం, అధికారులు కలిసి ఈ పనిని చేపట్టారు. పంచాయతీ ఆధ్వర్యంలోనే ఈ పూడిక తీత పనులు జరుగుతున్నట్లుగా సర్పంచ్ తెలిపారు. వార్డు మెంబర్లు దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని వారు తెలిపారు.



గోరా జీవితం స్ఫూర్తిదాయకం : కలెక్టర్



లీవ్స్ ఫ్రమ్ గోరాస్ లైఫ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నేడు విలువలు దిగజారుతున్న తరుణంలో గోరా బోధనలు ఎంతో ఉపయోగకరమైనవి, ఆదర్శవంతమైనవని గోరా జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.దిల్లీరావు అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో గోరా 120వ జయంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీ రావు మాట్లాడుతూ గోరా ప్రతిపాదించిన వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వం ఎంతో విలువైన సిద్ధాంతాలన్నారు. నైతిక విలువలు దిగజారితే సమాజంలో అసమానతలు పెరుగుతాయని తెలిపారు. వ్యక్తిలో రీజనింగ్ కొరవడితే వ్యక్తి ఔన్నత్యం పతనం అవుతుందన్నారు. ప్రతి వ్యక్తిలోనూ శాస్త్రీయ విజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం, పెంపొందాలన్నారు. శాస్త్రీయ దృక్పథం లేకపోతే మూఢనమ్మకాలు ప్రబలుతాయన్నారు. సామాజిక న్యాయం, సమానత, నైతిక విలువలు, సంఘదృష్టి, మానవత్వం పెంపొందించే విషయంలో గోరా చేసిన కృషి అమోఘమని, గోరా జీవితాచరణ మహాత్మాగాంధీని సైతం ఎంతగానో ఆకట్టుకుందన్నారు. యువతలో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలని, సామాజిక విలువలతో కూడిన స్పృహ పెంపొందాలని, దానికి గోరాని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత గోరా విగ్రహానికి దండవేసి, తమ హృదయాంజలి తెలియచేశారు. గోరా కుటీరంలో గోరా స్వీయకథనం లీవ్స్ ఫ్రమ్ గోరాస్ లైఫ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. గోరా జయంతి సభలో గాంధేయవాధి మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గోరా జీవితం అందరికీ ఆదర్శనీయమని, నిరాడంబరత, పార్టీ రహిత ప్రజాస్వామ్యం, మానవీయ విలువలతో కూడిన జీవన విషయంలో గోరా బోధనలు ఎంతో ప్రత్యేకతని సంతరించుకుంటాయన్నారు. ఈకార్యక్రమానికి డాక్టర్ సమరం అధ్యక్షత వహించగా, డాక్టర్ మారు, నియంత, రశ్మి, హరిసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



ఆర్థిక వనరులపై కేంద్రం సర్వే : ఎసిఎఫ్

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈజీ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి అన్నారు. మంగళవారం పటమట 4వ డివిజన్ ఆర్.ఆర్.గార్డెన్స్, వివేకానంద కాలనీ, తంగెళ్లమూడి వారి వీధిలోని యలమంచిలి కుటుంబరావు పార్కులో వాకర్స్‌తో ఎ.సి ప్రాజెక్టు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె కాలనీలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నగరంలో విఎంసి అందిస్తున్న మౌలిక వసతులు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం గృహకల్ప, పట్టణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో దేశంలోని నగరాల్లో జీవన ప్రమాణాలు, సుస్థిరమైన వసతులు, ఆర్థిక వనరులపై సర్వే చేస్తుందని తెలిపారు. ఈ సర్వేలో నగరంలో అందిస్తున్న వసతులపై ప్రశ్నావళి ఉంటుందని నగర వాసులందరూ ఈ సర్వేలో పాల్గొని జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచేలా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఇఒఎల్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-111 డాక్టర్ ఏ.రవిచంద్, హెల్త్ ఆఫీసర్ డా.శ్రీదేవి, కాలనీ అధ్యక్షులు తంగెళ్లమూడి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకు బుద్దా వెంకన్న నివాళి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సూపర్‌స్టార్ కృష్ణ మృతి తీరనిలోటని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తెలిపారు. మంగళవారం విజయవాడలోని బుద్ధా వెంకన్న నివాసంలో పార్టీ నాయకులతో కలిసి కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్‌లోని నానకరామాగూడలో సూపర్ స్టార్ కష్ణ నివాసానికి బుద్ధా



వెంకన్న చేరుకుని కష్ణ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, కార్పొరేటర్ ఉమ్మడి చంటి తదితరులు పాల్గొన్నారు.

18న చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం మండలం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన చెక్కిముకి టాలెంట్ టెస్ట్ జరుగుతున్నట్లు గంపలగూడెం మండల జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పోతురాజు కృష్ణయ్య తెలిపారు. ఇటీవల పాఠశాల స్థాయిలో నిర్వహించ నిర్వహించిన పరీక్షల్లో విజేతలైన వారు జట్టుగా రావాలని మంగళవారం నాడు తెలిపారు. 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు 18వ తేదీ ఉదయం 9 గంటలకు గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావాలని కృష్ణయ్య కోరారు.

నవోదయకు ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని గాదె వారి గూడెం ఎంపీయుపి పాఠశాల నుండి నవోదయ పాఠశాలకు ఇద్దరు





విద్యార్థినులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లి కష్ణయ్య మంగళవారం నాడు తెలిపారు. గ్రామానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా, పసుపులేటి సుమతి, బుసక ఝాన్సీలు ఎంపికైనట్లు వివరించారు.



మొబైల్ కోర్టులో 40 కేసులు నమోదు

ప్రజాశక్తి-విజయవాడ

న్యాయమూర్తి రామమోహన్‌రావు ఆధ్వర్యంలో సర్కిల్-3 కార్యాలయంలో మంగళవారం మొబైల్ కోర్టును నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు చేస్తున్న వారిని విచారించి 40 షార్ట్ టరమ్ కేసులను నమోదు చేసి, వారి వద్ద నుంచి రూ.16,190 అపరాధ రుసుం రూపంలో వసూలు చేశారు. ట్రెడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నవారు, ఆవులను రోడ్లపై కట్టేస్తున్న వారు, రోడ్లపై చెత్త వేస్తున్న వారిని విచారించి, న్యాయమూర్తి ఫైన్ విధించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసినట్లయితే న్యాయపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా న్యాయమూర్తి రామమోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, విఎఎస్ డాక్టర్ ఎ రవిచంద్, హెల్తాఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఇగ్బాల్‌హుస్సేన్ పాల్గొన్నారు.

అమృత్ భారత్ రథయాత్రకు స్వాగతం

ప్రజాశక్తి - వన్‌టౌన్: విప్రా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అమత్ భారత్ రథయాత్ర కాంచీపురం నుండి ప్రారంభమై ఆంధ్రప్రదేశ్‌లోని వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని శ్రీ వెంకటేశ్వర్ స్వామి వారి దేవాలయం వద్దకు మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌కు మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం రథయాత్రకు స్వాగతం పలికారు. బ్రాహ్మణ వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఇఓ గెల్లి హరిగోపీనాథ్ బాబు, వేదపండితులతో కలిసి గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్, ఎమ్మెల్యే వెలంపల్లికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని లోహిత నది మీద విప్రా ఫౌండేషన్ మరియు భారత ప్రభుత్వంచే రూ. 51 కోట్ల నిధులతో 51 అడుగుల శ్రీ పరుశురాముని విగ్రహం నిర్మించనున్న సందర్భంగా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలను ఆహ్వానిస్తూ నిర్వహించిన యాత్ర పరశురామ కుండ్ అమంత్రన్ యాత్రలో భాగమే అమత్ భారత్ రథయాత్ర అని నిర్వాహకులు తెలిపారు.



వృద్ధ కళాకారుల పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ

జిల్లాలో రంగస్థల వృద్ధ కళాకారులకు పింఛన్లు మంజూరుకు అర్హులైన వారి నుండి ఈ నెలాఖరు లోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాథ్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి, 58 ఏళ్లు నిండిన కళాకారులు అర్హులన్నారు. వీరికి ఏ ఇతర పింఛను రాకుండా ఉండాలని, కళాకారునిగా గుర్తింపు పత్రం, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జత చేసి విజయవాడ గోపాలరెడ్డి రోడ్డులోని సియస్ఐ చర్చికి ఎదురుగా ఉన్న స్టేట్ గెస్ట్ హౌస్ మొదటి అంతస్తులోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. కళాకారుల గుర్తింపుకార్డులకు వివిధ కళా రూపాలలోని కళాకారులు, డప్పు కళాకారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కళాకారులు రంగస్థల నాటకాలు, బుర్రకథలు తదితర కళారూపాలలో వారికి ఉన్న అనుభవం, వారిచ్చిన ప్రదర్శనల ఫోటోలు ప్రశంసాపత్రాల నకళ్లు, స్థానికత, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు అవసరమైతే కుల ధ్రువీకరణ పత్రాలను జత చేయాలన్నారు. ఇతర వివరాలకు ఎ.సాయిబాబా, 73964 82651 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని సురేంద్రనాథ్ సూచించారు.

ఫిబ్రవరిలో గుణదల మేరిమాత ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుండి 11వ తేదీ వరకు నిర్వహించే గుణదల మేరి మాత ఉత్సవాలకు పటిష్టమై ఏర్పాట్లు చేస్తున్నట్లు గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం రెక్టార్ ఫాదర్ విలియం జయరాజు అన్నారు. గుణదల మేరి మాత ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం మంగళవారం గుణదల పుణ్యక్షేత్రం నందు జరిగింది. ఈసందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ



మాట్లాడుతున్న ఫాదర్ జయరాజు

దక్షిణభారతదేశ:లోనే ప్రసిద్ధ క్షేత్రమైన మేరిమాత ఆలయ మహెూత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. గత రెండేళ్లుగా కరోనా కారణంగా ఉత్సవాలను నిర్వహించలేదన్నారు. ఫిబ్రవరిలో జరుగనున్న ఉత్సవాలకు దేశంలోనే వివిధ రాష్ట్రాల నుండి సుమారు 10 లక్షల మంత్రి యాత్రికులు హాజరుకానున్నారని వారందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పోలీసు, రెవిన్యూ, ఆర్‌టిసి, విద్యుత్, వైద్య, రైల్వే, నగరపాలక సంస్థ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో బిషప్ సెక్రటరీ ఫాదర్ ఆనంద్ , ఎడ్యుకేషన్ డస్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ మెరుగు మాల చిన్నప్ప, ఫాదర్ దామాల విజయకుమార్, ఫాదర్ జాన్‌రాజు, ఫాదర్ గుజ్జల మైఖేల్, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు, కమిటీ సభ్యులు తోట మోజెస్, తదితర గురువులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రికార్డుస్థాయిలో స్కోడా ఆటో అమ్మకాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

స్కోడా ఆటో ఇండియా అమ్మకాల్లో సరికొత్త రికార్డులు సాధిస్తుందని, స్కోడా ఆటోకు మంచి ఆదరణ వస్తుందని సంస్థ బ్రాండ్ డైరెక్టర్ సోలెన్ పి. ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు కొత్త ఉత్పత్తులను లాంచ్ చేయడంతో పాటు నిరంతర విక్రయాలపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నామని అందుకు మంచి ఆదరణ వినియోగదారుల వద్ద నుండి లభిస్తుందన్నారు. వేగవంతమైన నెట్‌వర్క్ విస్తరణలో స్కోడా ఆటో దూసుకుపోతుందన్నారు. ఆటోమోటివ్ నిపుణులతో చర్చించి నూతన ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు.